ఎస్సీ సంక్షేమ సంఘం నూతన కమిటీ

ఉప్పల్: ఎస్సీ మాదిగ సంక్షేమ సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వీబీ నర్సింహ, గౌరవఅధ్యక్షులుగా శామీర్‌పేట చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా మొగిలిపాక రాంచందర్, జోగురాం నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా అంతగళ్ల అశోక్, సంయుక్త కార్యదర్శిగా గండి నర్సింగరావు, జోగు సుదర్శన్, కోశాధికారిగా పల్నాటి రమేష్, హరిబాబు, సలహాదారులుగా బొల్ల లక్ష్మణ్, రాచర్ల బలరామ్, నాగయ్యను ఎన్నుకున్నారు.

సామూహిక ఉపనయనాలు



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లలితాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం త్రిశక్తి సేవాసమితి ఆధ్వర్యంలో సామూహిక ఉపనయన కార్యక్రమాన్ని ఘనపాటి కార్తికేయశర్మ నిర్వహించారు. కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ.. ఉపనయన కార్యక్రమం నిర్వహించడం గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. త్రిశక్తి సేవాసమితి సామాజిక సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. నిర్వాహకులు సూర్యకుమారి, శైలజ, సునీత, రమణాచార్యులు, జ్యోతి, శశి, రవికుమార్, రామసాయిబాబు, హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు కమ్యూనిటీహాల్ నిర్మించాలి



కార్పొరేటర్ శాంతికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మల్లాపూర్: ప్రభుత్వ స్థలంలో వృద్ధుల కోసం కమ్యూనిటీహాల్ నిర్మించాలని నాచారం డివిజన్ సీనియర్ సిటిజన్ సభ్యులు ఆదివారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో భవనం నిర్మించి ఇస్తామని కార్పొరేటర్ హామీ ఆమె ఇచ్చినట్లు సమాచారం. సాయిబాబా, ప్రేమ్‌కుమార్, ఎల్లేష్, శ్రీశైలం, జగన్నాథం, యాదగిరి పాల్గొన్నారు.

'ఆపరేషన్ కగార్ అప్రజాస్వామికం'

జవహర్‌నగర్: ఆపరేషన్ కగార్ అప్రజాస్వామికమని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడనాడి వెంటనే కేంద్ర బలగాలను అడవుల్లో నుంచి వెనక్కి పంపించాలని లేదంటే ప్రజాగ్రహం తప్పదని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఆదివారం జవహర్‌నగర్ అంబేడ్కర్ ప్రధాన చౌరస్తాలో పీవోడబ్ల్యూ (విముక్తి) రాష్ట్ర నాయకురాలు సునీత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధానాలతో చట్టబద్ధ రాజ్యాంగ వ్యవస్థలను నీరుగారుస్తోందని ఆరోపించారు. ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలీ, నాయకులు కొన్నె వేణు, రషీద్, సింగరాయగౌడ్, యాకస్వామి, చంద్రన్న, ప్రసాద్, రాంరెడ్డి, యాదగిరి, విజయ్, శంకర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

మేడ్చల్‌రూరల్: ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ, కండ్లకోయకు చెందిన కిరణ్‌కుమార్(21), అర్కెలగూడెం సమీపంలో ఓ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు దర్యాప్తులో ఉంది.

ఇక నాణ్యమైన విద్యుత్..!

- రూ.20 కోట్లతో రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటు
- మరో రూ. 4 కోట్లతో ఇతర పనులు

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించేందుకు అధికారులు పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీనిలో భాగంగా రూ. 24 కోట్లతో రెండు సబ్‌స్టేషన్లను చేస్తున్నారు. ఈ పనులు మార్చి నెలాఖరుకు పూర్తి చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.
– బోడుప్పల్



బోడుప్పల్ విద్యుత్ సబ్‌స్టేషన్

42వేల విద్యుత్ కనెక్షన్లు..

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం 42వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. పెరుగుతున్న ఇంటి నిర్మాణాలు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉన్నతాధికారులు మెరుగైన విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు నడుం బిగించారు. ప్రస్తుతం బోడుప్పల్ సబ్‌స్టేషన్, చిలుకానగర్ సబ్‌స్టేషన్, మేడిపల్లి సబ్‌స్టేషన్ నుంచి బోడుప్పల్ నగర ప్రజలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీంతో పాటు మరో రెండు కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను చేపట్టారు. ఆ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

రూ. 20 కోట్లతో రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటు

నగర పాలక సంస్థ పరిధిలో పెరుగుతున్న ప్రజల విద్యుత్ అవసరాల నిమిత్తం రూ. 20 కోట్లతో 33/11 కేవీ రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. వాసవీనగర్‌లో ఒక సబ్‌స్టేషన్, బీఎల్ నగర్ కాలనీలో మరో సబ్‌స్టేషన్ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీని పెంచడానికి మరో రూ. 3 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రూ. కోటితో కండక్టర్ (వైర్లు) తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేస్తున్నారు.

- బోడుప్పల్‌లో మొత్తం మూడు సబ్‌స్టేషన్లు ఉండగా.. ఇందిరానగర్, సాయిభవానీనగర్, చిలుకానగర్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. నూతనంగా నిర్మించే మరో రెండు సబ్‌స్టేషన్ల పనులు జరుగుతున్నాయి.
- విద్యుత్ అవసరాల నిమిత్తం పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీని పెంచుతున్నారు. 8ఎంవీఏ నుంచి 12.5ఎంవీఏకు పెంచుతున్నారు.
- డెడికేట్ 33/11కేవీ ఫీడర్ నాగోల్ నుంచి బోడుప్పల్ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ వాడుకుంటున్నారు. సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు బోడుప్పల్ సబ్‌స్టేషన్ నుంచి కరెంట్ వాడుకుంటారు.
- ప్రస్తుతం ఉన్న 11కేవీ ఫీడర్లపై లోడ్ తగ్గించేందుకు బైపర్‌కేషన్ చేసి మరో 5 ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నారు. అదనంగా 13 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు.

మెరుగైన విద్యుత్‌ను సరఫరా చేస్తాం..



వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను అందించనున్నాం. ఉన్నతాధికారులు బోడుప్పల్‌పై దృష్టిసారించి రూ. 24 కోట్లతో పనులు చేపట్టారు. ఒక నెల రోజుల్లో పనులు పూర్తి చేస్తాం. పనులు పూర్తయితే నాలుగేళ్ల పాటు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తవు. ప్రజలు కూడా సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలి.
– వినయ్‌కుమార్‌రెడ్డి, ఏఈ

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కమలానగర్ కమ్యూనిటీహాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆదివారం మాజీ మేయర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగి ప్రాథమిక స్థాయిలో వైద్యపరీక్షలు, మెరుగైన వైద్యం తీసుకోవడం వల్ల అనేక రోగాలను ముందుగానే గుర్తించడానికి వీలుంటుందని, ముందస్తు వైద్యంతో రోగాల నుంచి తప్పించుకోవచ్చన్నారు. ముఖ్యంగా మహిళలు తమ కుటుంబానికి అన్ని రకాల సేవలను అందించి, వారి ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారన్నారు. వారు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్యామల, నర్సింహ, యాదగిరి, మిరాకిల్ ఆసుపత్రి ప్రతినిధులు వరప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో విజేతగా ఏదులాబాద్ జట్టు

ఘట్‌కేసర్: కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ఏదులాబాద్ జట్టు ట్రోఫీని గెలుచుకుంది. గత 4 రోజులుగా కీసరగుట్టలో జరుగుతున్న వాలీబాల్ పోటీల్లో 40 జట్లు పాల్గొనగా ఫైనల్‌మ్యాచ్ ఏదులాబాద్, కొకూర్ జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. ఏదులాబాద్ జట్టు చాకచక్యంగా ఆడి విజయం సాధించింది. రిటైర్డ్ పీఈటీ రమేష్‌రెడ్డి, సీనియర్ కోచ్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు బత్తుల శ్రీధర్, బింగి యుగేందర్, యాదయ్య, నాయకులు నాగరాజు, రాజేష్ తదితరులు క్రీడాకారులను అభినందించారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి



కమిషనర్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్ : ఉప్పల్, కాప్రా సర్కిల్‌లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి నిలిచిపోయిందని, చెరువులు, పార్కుల అభివృద్ధి, రోడ్లు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు రూ.50 కోట్ల నిధులను కేటాయించాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ఆదివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే నియోజకవర్గంలో పర్యటించి, ప్రజా సమస్యలను తెలుసుకుని నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రభాకర్ వివరించారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

బోడుప్పల్: చెన్నైలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు పోటీల్లో బోడుప్పల్‌కు చెందిన షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం బోధి వరల్డ్ సర్టిఫికెట్లతో పాటు మెడల్స్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా రెంజుకి షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు కరాటేలో రాణించేందుకు నిత్యం శిక్షణ పొందుతున్నారన్నారు. వారి కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఈ మెడల్స్ సాధించారని పేర్కొన్నారు. కరాటే మాస్టర్ నవీన్‌కుమార్, లావణ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసిన నగేష్

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీ కృతి కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు లలితాదేవి శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. బ్రహ్మాంజలి, దశావతార శబ్దం, కొలువైతి వారంగా సాయి, దేవ దేవా భజే, తీరు తీరు జవరాలు, చంద్ర చూడ, మహాకాయ, జంజాత శబ్దం తదితర అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

ఉచిత వైద్య శిబిరం

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబాకాలనీలో ఆదివారం ఎస్క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్త్‌క్యాంప్‌కు కాలనీవాసుల నుండి విశేష స్పందన లభించింది. ఉచిత హెల్త్‌క్యాంప్‌లో వైద్యులు ఉచితంగా వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, సత్యంసాగర్, సురేష్, ఉపేందర్‌రెడ్డి, మోహన్, వెంకటరామిరెడ్డి, హరిప్రసాద్, సుకృత్, రంజిత్‌కుమార్, రాజిరెడ్డి, హరిప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులపై నిర్లక్ష్యం సరికాదు

కుషాయిగూడ: పాలకులకు నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం తగదని అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లాఖాద్రీ అన్నారు. ఆదివారం ఈసీఐఎల్‌లోని రౌండ్ బిల్డింగ్‌లో జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత రాజకీయాల వైపు మొగ్గు చూపాలని, ప్రస్తుత రాజకీయాలు కుల,మత, ప్రాంతాల పేరుతో సాగుతున్నాయన్నారు. ఈ తరుణంలో యువత రాజకీయాల్లోకి వచ్చి కులమతాలకతీతంగా రాజకీయాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరులో నిరుద్యోగులను మోసం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రచార ఆర్భాటాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీపై చూపకపోవడం బాధకరమన్నారు. కనీసం నిరుద్యోగ భృతిని అమలు చేసి నిరుద్యోగులకు ఊరట కలిగించాలన్నారు. పెద్ద అంబర్‌పేట్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, శంకర్, లింగం, రవి, సత్యప్రసాద్, వెంకటేశ్వర్లు, యుగంధర్, బాలకృష్ణ, మహేష్, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వలి ఉల్లా ఖాద్రీ

ప్రజా సమస్యలు పరిష్కరించండి



కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

మల్కాజిగిరి: హనుమాన్‌నగర్ సమస్యలను పరిష్కరించాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీహాల్ నిర్మాణం అసంపూర్తిగా ఉందని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని, దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు, మెరుగైన తాగునీటి సరఫరా కల్పించాలని కోరినట్లు చెప్పారు. దీనిపై కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. బాబు, కిషోర్, సయ్యద్, అక్తర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్లకు రూ.99 లక్షలు కేటాయించాం



ఉప్పల్: ఉప్పల్ డివిజన్ రామంతాపూర్ సీసీరోడ్ల నిర్మాణానికి రూ. 99 లక్షల నిధులను కేటాయించామని, కార్పొరేటర్ రజిత, నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిధులకు సంబంధించిన పత్రాలను కాలనీవాసులకు అందజేశామని చెప్పారు. టీవీకాలనీ, శ్రీరమణపురం తదితర ప్రాంతాల్లో సీసీరోడ్లు లేకపోవడంతో ప్రజలు రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యలను కార్పొరేటర్‌కు విన్నవించడంతో నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. టీవీ కాలనీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, శ్రీరమణపురం అధ్యక్షుడు యాదగిరి, లూకాస్, రాఘవేందర్, భవానీ, ఉమామహేశ్వర్‌రావు, సంతోష్ తదితరులున్నారు.

ఆరోగ్యరన్- 2025 విజయవంతం



ప్రారంభిస్తున్న పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి రాచకొండ రన్నర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆరోగ్యరన్-2025' తోడ్పడుతుందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. భాగ్యనగర నందనవనం రిజర్వు ఫారెస్టులో ఆదివారం నిర్వహించిన ఆరోగ్యరన్-2025 ఈవెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై 2కే, 5కే, 10కే ఆరోగ్య రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి, నిర్వాహకులు ప్రభాకర్, నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, నిర్మల, జావీద్‌ఖాన్, నర్సింహ, శ్యామల, కిరణ్‌నాయక్, రమేష్, శంకర్‌రావు, మామిడి శ్రీధర్, ఆరోగ్యరన్ స్పాన్సర్లు ఏవీ కన్స్ట్రక్షన్, ది ఆనంద ఆన్ఫినిటీ జాయ్, విజయరత్న స్కూల్, సహస్రం డెవలపర్స్ తదితరులున్నారు.

ఘనంగా ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



రామంతాపూర్: కామాక్షిపురంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం దేవతపూజలు, హోమాలు, యంత్రమూర్తి ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం ధ్వజస్తంభ సుబ్రహ్మణ్యస్వామి, దత్తాత్రేయ స్వామి, నందీశ్వరుల ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మాజీ కార్పొరేటర్లు హనుమంతరావు, గంధం జ్యోత్స్న, ఆలయ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి జగాల బాలాచారి, కోశాధికారి కృష్ణారావు, కార్యదర్శి అంజయ్యపటేల్, గణేష్ ఆచారి, శంకర్‌గౌడ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

35 ఏళ్ల ప్రజాసేవ సంతృప్తినిచ్చింది



నరేందర్‌ను సత్కరిస్తున్న అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్లు

ఉప్పల్: గత 35 ఏళ్లుగా ప్రజలకు చేసిన సేవ ఎంతో సంతృప్తినిచ్చిందని ఎడ్ల నరేందర్ అన్నారు. ఉప్పల్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయన రిటైర్డ్‌మెంట్ సందర్భంగా ఉప్పల్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికింది. ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కమిషనర్ వెంకటరమణ మాట్లాడుతూ.. ఉద్యోగాన్ని ఎంతో నిబద్ధతగా నిర్వహించిన నరేందర్ లాంటి అధికారులు ఉండటం చాలా అరుదు అని పేర్కొన్నారు. మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ విరమణ కేవలం ఉద్యోగానికే గాని ఆయనకు కాదని ఇంకా సమాజ సేవలో నిరంతరం పనిచేయాలని, అవసరమైనప్పుడు ఆయన సేవలను వినియోగించుకుంటామన్నారు. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రామలింగారెడ్డి, రవికుమార్ ఎస్సైలు చిరంజీవి, కోటేశ్వర్‌రావు, రఘురామ్, నరేందర్ కుటుంబసభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు



మేడిపల్లి: ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం రాయితీతో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులకు అవకాశం కల్పిస్తోందని పీర్జాదిగూడ నగరపాలక కమిషనర్ త్రిలేశ్వర్‌రావు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ ప్రాంగణంలో ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తుదారులు 2020లో స్వీకరించిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను ఈనెల మార్చి31 లోగా క్రమబద్ధీకరించి ఫీజులు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో 28 జారీ చేసిందని కమిషనర్ స్పష్టం చేశారు. దరఖాస్తుదారులకు సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్‌డెస్క్‌లో నివృత్తి చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రామంతాపూర్ : విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీనివాసపురం విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు శ్రీనివాసపురం, యాదయ్య హోటల్, నవరంగ్‌గూడ, వివేక్‌నగర్, వెంకట్‌రెడ్డినగర్, కామాక్షిపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, పీఎస్‌కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 2 గంటల వరకు శ్రీనివాసపురం రోడ్డునెంబర్ 1 పీఎస్ కాలనీ, మధురానగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ లావణ్య కోరారు.

మేడిపల్లి: 11కేవి చెంగిచెర్ల ఫీడర్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 11.00 గంటల నుంచి హధ్యాహ్నం 2.00 గంటల వరకు క్రాంతి కాలనీ,రాధికానగర్, ద్వారకానగర్, శివదుర్గానగర్‌లలో విద్యుత్ సరఫరా ఉండదని, ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

- 11కేవి వెంకటసాయినగర్ ఫీడర్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు శివగణేష్‌నగర్, ఎంఎల్‌ఆర్ కాలనీ, అక్షయనగర్, వెంకట సాయినగర్, సాయి రెసిడెన్సీ, కృష్ణానగర్, ఫ్రీవిలేజ్‌లలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ హరినాథ్ సగ్గు ప్రకటించారు.

ఉప్పల్: 11 కేవి హెచ్‌ఎంటీనగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు హెచ్‌ఎంటీనగర్ వీధి నంబర్ 2 నుంచి 12 వరకు, బాపూజీనగర్, సరస్వతీ కాలనీ, సాయిదుర్గాకాంప్లెక్స్, హైకోర్టు కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నిఖిల్ తెలిపారు.

నాచారం పెద్ద చెరువు ఫీడర్ పరిధిలో..

పెద్దచెరువు 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి 11.30 వరకు హెచ్ ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ సర్వీస్ సెంటర్, జాహీద్‌నగర్, బ్యాంక్ కాలనీ, ఇందిరానగర్, అంబేడ్కర్‌నగర్, సీతారామకాలనీ, ఈస్ట్ కల్యాణపురి, నార్త్ కల్యాణపురి, బాలాజీఎన్‌క్లేవ్, రాఘవేంద్రకాలనీ, టీచర్స్ కాలనీ, అజమత్‌నగర్, విసాసత్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

- ఘట్‌కేసర్ ఫీడర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 వరకు బీరప్పగడ్డ, ఓల్డ్, న్యూ భరత్‌నగర్, శ్రీనగర్‌కాలనీ, కావేరినగర్, ధర్మపురికాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- ఆదర్శనగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం సాయంత్రం 3 గంటల నుంచి 4.30 నిమిషాల వరకు సాయిరాంనగర్, ఆదర్శనగర్, వేంకటేశ్వర కాలనీ, ఆనంద్‌నగర్, మ్యాక్‌డోల్ కాలనీ, న్యూ హేమానగర్, పద్మావతి కాలనీ, వెస్ట్ బాలాజీహిల్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అల్వాల్: భూదేవినగర్ సబ్‌స్టేషన్ 11కేవీ మారుతీనగర్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మారుతీనగర్ రోడ్డు నెంబర్-1 నుంచి 6 వరకు, ఈఎంఈ సిగ్నల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు ప్రకటించారు.